# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: సాయి కృష్ణ, సంపుటి : 01 సంచిక - 238 పేజీలు - 6 శనివారం 20 జూలై 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




# విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తాం

- సరికొత్త విద్యావిధానం
- పిల్లలందరూ స్వంత గ్రామాలలోనే ఇక చదువు
- మూడేళ్ళలో ప్రభుత్వ పాఠశాల పటిష్టతకు చర్యలు
- 3వ తరగతి వరకు అంగన్ వాడీల్లోనే ప్లేస్కూల్ తరహా బోధన
- 4 నుంచి సెమీ రెసిడెన్షియల్స్.. విద్యార్థులకు రవాణా సదుపాయం
- విద్యావేత్తలతో చర్చించి ప్రణాళికలు రూపొందిచాలని విద్యాశాఖకు ముఖ్యమంత్రి ఆదేశాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై19:** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను, విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా సరికొత్త విధానంతో ముందుకు వెళ్లాలని విద్యా శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని విద్యాశాఖ ముఖ్య కారదర్శి బుర్రా వెంకటేశం , ఇతర అధికారులకు సీఎం సూచించారు.ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ కు సమాంతరంగా అన్ని చోట్ల సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కొనసాగించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తో కలిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ పై విద్యా శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో సీఎం ఈ మేరకు సూచనలు చేశారు.

### అంగన్‌వాడీలకు సింగిల్ టీచర్

చిన్న పిల్లలకు సొంత గ్రామాల్లోనే సౌకర్యవంతంగా ఉండేలా ప్లే స్కూల్ తరహాలో 3వ తరగతి వరకు అంగన్ వాడీ కేంద్రాలలోనే విద్యాబోధన వివరాలు 2లో



# స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రుణమాఫీ డ్రామా...

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై19:** స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ డ్రామా చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. రైతులకు ఇచ్చే భరోసా, బీమా వంటివి ఎగ్గొట్టి వాటి స్థానంలో రుణమాఫీ చేస్తున్నారని మండిపడ్డారు. రైతు రుణమాఫీ అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పిందని ఆరోపించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏం సాధించారని సంబరాలు చేసుకుంటున్నారో చెప్పాలన్నారు. రబీ, ఖరీఫ్‌లో చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టినందుకా? రుణమాఫీలో కోత పెట్టి రైతులను మోసం చేసినందుకా? అని ఎద్దేవా చేశారు. పంట నష్టపరిహారం ఇవ్వకుండా అన్నదాతలను గోస పెట్టినందుకు సంబరాలు చేసుకుంటున్నారా? అని నిలదీశారు. గత ఎన్నికల్లో రూ.2 లక్షల్లోపు రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, కొర్రీల మీద కొర్రీలు పెడుతూ కొద్దిమందికే రుణమాఫీ చేయడం వివరాలు 2లో



# అప్రమత్తంగా ఉండండి: సిఎం ఆదేశం

**తొలి అక్షరం/అమరావతి,జూలై19:** రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాతావరణశాఖ ద్వారా వర్షాలు, వరదలను అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ముందస్తు ప్రణాళికతో పనిచేయడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. చెరువు కట్టలు, వాగుల్లో ప్రవాహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. గత ప్రభుత్వంలో ఇష్టానుసారం ఇసుక, మట్టి అక్రమ తవ్వకాల వల్ల గోదావరి కట్టలు బలహీనపడ్డాయని, వీటిపై దృష్టిపెట్టాలని అన్నారు. ఇరిగేషన్, రెవెన్యూశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.




# రైతు రుణమాఫీ.. కలనా? నిజమా?: పొన్నం

# అధికారులు మరింత బాధ్యతగా పనిచేయాలి




# చారాణ కోడికి.. బారాణ మసాలా..! కాంగ్రెస్ రుణమాఫీపై కేటీఆర్ సెటైర్లు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై19:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిన్న లక్ష రూపాయాల వరకు రుణమాఫీ చేసినట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. లక్ష రూపాయాల వరకు రుణాలు మాఫీ చేసినట్లు ప్రకటించినప్పటికీ.. ఆ లోపు రుణాలు ఉన్న చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదు. దీంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంటల రుణమాఫీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఎక్స్ వేదికగా స్పందించారు. రేవంత్ సర్కార్ పంటల రుణమాఫీ చూస్తుంటే చారాణ కోడికి.. బారాణ మసాలా.. అనే సామెత గుర్తుకు వస్తుందని కేటీఆర్ విమర్శించారు.రుణమాఫీ అయిన రైతుల కన్నా.. కంటతడి పెట్టిన కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలు.. రైతుమాఫీ పథకానికి మరణ శాసనాలు అయ్యాయని తెలిపారు. అర్హులైన లబ్దిదారులకు రుణమాఫీ కాక అంతులేని ఆందోళనలో ఉన్న సమయంలో ఈ సంబురాలు ఎందుకు..? అని కేటీఆర్ ప్రశ్నించారు. మభ్యపెట్టే మీ పాలన గురించి.. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఇంతకాలం.. అటెన్షన్ డైవర్షన్..! ఇప్పుడేమో.. ఫండ్స్ డైవర్షన్..!! అంటూ కేటీఆర్ సెటైర్లు వేశారు.



# ఘనంగా బోనాల ఉత్సవాలు

## - 28న మంత్రుల చేతుల మీదుగా పట్టు వస్త్రాలు సమర్పణ



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై19:** తెలంగాణ ఆషాఢ మాస దశాబ్ది బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా ప్రభుత్వం నిర్వహిస్తున్నదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ ఉత్సవాల్లో ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని చెప్పారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ముఖ్యమైన దేవాలయాలకు మంత్రులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు.గతంలో అధికారులు మాత్రమే పట్టు వస్త్రాలు సమర్పించేవారని ఈసారి ప్రజల సహకారంతో ఉత్సవాలు నిర్వహిస్తూనే మంత్రులను భాగస్వామ్యం చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికే హైదరాబాద్ నగరవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో బోనాల నిర్వహణకు చెక్కుల పంపిణీ పూర్తయ్యాయని , గతంలో ఎన్నడూ లేనివిధంగా 10% అదనంగా దేవాలయాలకు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు.ఈనెల 28వ తేదీన దేవాలయాల వారిగా పట్టు వస్త్రాలు సమర్పించే మంత్రుల వివరాలను తెలిపారు.శ్రీ లాల్ దర్వాజా సింహవాహిని ఆలయం - డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శ్రీ అక్కన్న మాదన్న ఆలయం, శాలిబండ - మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీ భాగ్య లక్ష్మి ఆలయం, చార్మినార్ - మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి, శ్రీ దర్బార్ మైసమ్మ టెంపుల్ , కర్వాన్ - మంత్రి దామోదర రాజనర్సింహ, శ్రీ మహంకాళి టెంపుల్, మిరాలం మండి - మంత్రి జూపల్లి కృష్ణారావు, నల్ల పోచమ్మ ఆలయం, సబ్జి మండి - మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,శ్రీ కట్ట మైసమ్మ ఆలయం, చిలకలగూడ - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీ ఖిలా మైసమ్మ ఆలయం , ఎన్టీఆర్ నగర్ సరూర్ నగర్ - మంత్రి దనసరి అనసూయ సీతక్క, శ్రీ మహంకాళి సహిత మహకాళేశ్వర స్వామి ఆలయం , నాచారం ఉప్పల్ - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ప్రొ. కార్తీక్ మురళీధరన్



**తొలి అక్షరం/హైదరాబాద్:** ప్రముఖ ఆర్థిక వేత్త ప్రొ. కార్తీక్ మురళీధరన్ శుక్రవారం నాడు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో సచివాలయంలో బేటీ అయ్యారు. యూనివర్సిటీ ఆఫ్ క్యాలిఫోర్నియాలో ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఆయన, ఆర్థిక రంగంలో వేగవంతమైన పురోగతికి భారతదేశం, రాష్ట్రాలు చేపట్టాల్సిన సంస్కరణలపై 'యాక్సెలరేటింగ్ ఇండియాస్ డెవలప్మెంట్' పేరుతో రాసిన గ్రంథాన్ని శ్రీధర్ బాబుకు అందజేసారు.

# స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రుణమాఫీ డ్రామా...

(మొదటి పేజీ తరువాయి)

దుర్మార్గమని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 39 లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తుంటే, వారిలో 11 లక్షల మందికి మాత్రమే రుణమాఫీని వర్తింపజేయడటం అన్యాయమని పేర్కొన్నారు. 70 శాతం మంది రైతులకు రుణమాఫీ వర్తించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి లెక్కల ప్రకారం రాష్ట్రం లో రైతులు తీసుకున్న రుణాల మొత్తం రూ.64 వేల కోట్లకు పైమాటేనని అన్నారు. అందులో 10వ వంతు మాత్రమే చెల్లించి సంబురాలు చేసుకోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. సంబురాలు చేసు కునేందుకు కాంగ్రెస్ సిద్ధపడటం సిగ్గు చేటని విమర్శించారు. తెలంగాణలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా పేరుతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రబీ, ఖరీఫ్ సీజన్లో రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు ఎందుకు ఇవ్వలేదో చెప్పా లని డిమాండ్ చేశారు. రైతు భరోసా సదస్సుల పేరుతో జాప్యం చేస్తూరైతులనుఇబ్బందులకు గురి చేస్తారా..? అని ప్రశ్నించారు.


# ప్రధాని మోడీకి ఏపి మాజీ సిఎం జగన్ లేఖ



**తొలి అక్షరం/అమరావతి,జూలై19:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ సిపి నాయకుడు వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి నేడు లేఖ రాశారు. అందులో ఆయన తెలుగు దేశం పార్టీ వర్గీయులు తమ వైఎస్ఆర్ సిపి కేడర్ పై దౌష్టికం చేస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. నెల రోజుల్లోనే 31 మంది హత్యకు గురయ్యారని, 35 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని, గాయపడిన 560 మంది ప్రయివేట్ ఆసుపత్రిలో, 490 మంది ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. అంతేకాక తమ పార్టీ కార్యకర్తల ఆస్తులను ధ్వంసం చేశారని, దాదాపు 2700 మంది భయంతో ఊళ్లు వదిలిపోయారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 1050 హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయని..దీనిని బట్టి రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలని కోరారు.వైఎస్ఆర్ సిపిని అణచి వేయడానికి ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని జగన్ తెలిపారు. వినుకొండలో వైఎస్ఆర్ సిపి కార్యకర్త షేఖ్ రషీద్ హత్యకు గురయ్యాక జగన్ ఈ లేఖను ప్రధానికి రాశారు. అంతేకాదు, జగన్ నేడు రషీద్ కుటుంబాన్ని పరామర్శించారు. గత 45 రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లో జరిగిన సంఘటనల గురించి వివరించడానికి తనకు కలిసే అవకాశం ఇవ్వాలని జగన్ మోహన్ రెడ్డి లేఖలో ప్రధాని మోడీని కోరారు.

# మైక్రోసాఫ్ట్ విండోస్‌లో సాంకేతిక సమస్య

**తొలి అక్షరం/న్యూయార్క్,జూలై19:** మైక్రోసాఫ్ట్ విండోస్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. ప్రపచవ్యాప్తంగా పలువురు యూజర్లకు బ్లూ స్క్రీన్ ఆఫ్ డెత్ ఎర్రర్ దర్శనమిస్తోంది. పిసి స్క్రీన్లపై క్రౌడ్ స్ట్రైక్ ఎర్రర్ కనిపించిన వెంటనే సిస్టమ్ షట్ డౌన్ కావడంతో పాటు రీస్టార్ట్ అవుతోంది. భారత్ సహా అమెరికా, ఆస్ట్రేలియాలోనూ ఈ సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వ, బ్యాంకులు, ప్రపంచవ్యాప్తంగా విమాన సర్వీసులకు తదితర సేవలకు అంతరాయం ఏర్పడినట్టు సమాచారం.




# రైతు రుణమాఫీ.. కలనా? నిజమా?: పొన్నం

**తొలి అక్షరం/కరీంనగర్/పెద్దపల్లి:** దేశంలోనే మొదటిసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసింది తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశంసించారు. నిన్ననే రైతు రుణమాఫీ చేయడానికి నాయకత్వం వహించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు. భారత దేశ చరిత్రలో మే 6 వ తేది 2022 లో ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో అనంతరం రెడ్డి పంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన రైతుల సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. ఇది కలనా నిజమా అని రైతులు అనుకుంటున్నారని, గత ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీని నాలుగు, ఐదు విడుతలలో చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీ ఒకసారి తరువాత లక్ష 50 వేలు, తరువాత 2 లక్షల రుణమాఫీ ఒకేసారి జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ కు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఉన్న అన్ని ఖర్చులూ పొగ లక్షల్లో ఆదాయం వస్తుందని, ఆయిల్ ఫామ్ లో



అంతర పంటలు వేసుకోవచ్చని సూచించారు.2 లక్షల 103 మెట్రిక్ టన్నుల ఆయిల్ మార్కెట్ జరుగుతుంటే బయటి దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామని, రాష్ట్రంలో 2 లక్షల ఎకరాల పైన ఆయిల్ ఫాం పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, పెద్దపల్లి జిల్లాలో 45 వేల ఎకరాల్లో ఆయిల్ ఫాం పెట్టడానికి ఇక్కడ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరినీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొత్త బస్సులకు పెద్ద ఎత్తున డిమాండ్స్ వస్తున్నాయని, చాలా చోట్ల కొత్త బస్సులు ఏర్పాటు చేస్తున్నామని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో మూడు వేలకు పైగా నియామకాలకు ఆదేశాలు జారీ చేశామని, ఇప్పటికే వెయ్యికి పైగా బస్సులు కొనుగోలు చేశామని, మరో 1500 బస్సులు కొనుగోలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు.ఆర్థిక పరిపుష్టి శక్తి రైతన్న దగ్గరే ఉందని, రైతన్నలకు ఆర్థిక శక్తిగా ఎదగాలని, డిసెంబర్ 3 న గెలిచామని, 7 న మంత్రిగా ప్రమాణం చేశానని, 9న ఆర్టీసిలో మహిళలకు ఉచిత బస్సు అందించామని మంత్రి పొన్నం వివరించారు. ఇప్పటి వరకు 62 కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేశారని, 2100 కోట్లకు పైగా ఆర్టిసికి ప్రభుత్వం చెల్లించిందని, మహాలక్ష్మి పథకంతో ఆర్టిసి నష్టాలు లేకుండా నడుస్తుందని, పెద్దపల్లిలో ఆర్టిసి బస్సు డిపో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గోదావరి ఖని బస్సు స్టాండ్ రూపురేఖలు మారుస్తామని, ఆర్టిసి ఉద్యోగులకు పిఆర్సి ఇచ్చామని, 2013 నాటి పెండింగ్ బాండ్లు చెల్లించామన్నారు.

# విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అంగన్ వాడీలలో ఇప్పుడున్న సిబ్బందికి అదనంగా విద్యా బోధన కోసం ప్రత్యేకంగా ఒక టీచర్ నియమించేలా ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు.**రెసిడెన్షియల్స్‌కు రవాణా సదుపాయం...** 3వ తరగతి వరకు అంగన్ వాడీ ప్లే స్కూల్ లో బోధన తర్వాత విద్యార్థులు 4వతరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకునేలా ప్రణాళికలు ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే ఆయా గ్రామాల నుంచి విద్యార్థులు సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కు వెళ్లివచ్చేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించేలా చూడాలని సీఎం సూచించారు.**విద్యావేత్తలతో చర్చించాక పైలట్ ప్రాజెక్టు..** రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ప్లే స్కూల్, సెమీ రెసిడెన్షియల్ విధానాలకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయడానికంటే ముందే విద్యా వేత్తల అభిప్రాయాలు తీసుకోవాలని విద్యా శాఖను ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యావేత్తల సూచనలను బట్టి ముందుగా ఒకట్రెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టేలా ప్రణాళికలు ఉండాలని సీఎం చెప్పారు.**సీఎస్ఆర్ ఫండ్స్‌తోనూ..** పాఠశాల్లో వసతులు, సౌకర్యాల పెంపు కోసం ప్రభుత్వ నిధులతోపాటు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ ( సీఎస్ఆర్) ఫండ్స్ పైనా దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు. వీటితోపాటు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# ఆగస్టు మూడో తేది నుంచి రేవంత్ అమెరికా పర్యటన...

**- షెడ్యూల్ ఖరారు - పెట్టుబడులు ఆకర్షించడమే అజెండా - వారం రోజుల పాటు అక్కడే - పలువురు పారిశ్రామిక వేత్తలతో భేటి**

**- రేవంత్‌తోపాటు మంత్రులు,ఉన్నత స్థాయి అధికారులు**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై19:** ముఖ్యమంత్రిగా బాధ్యతలలు చేపట్టిన తర్వాత తొలిసారిగా రేవంత్ రెడ్డి అమెరికా పర్యటించనున్నారు.. ఈ మేరకు ఆయన షెడ్యూల్ ఖరారు అయింది.. హైదరాబాద్ నుంచి ఆయన అగస్ట్ మూడో తేదిన అమెరికాకు బయలుదేరనున్నారు.. అక్కడే వారం రోజుల పాటు ఉండనున్నారు.. ఈ పర్యటన పెట్టుబడ్డులు ఆకర్షణే ప్రధాన అజెండా గా ఉంది.. అమెరికాలోని పలు స్టేట్ లలోని పలువురు పారిశ్రామిక వేత్తలను, ఐటి కంపెనీల యాజమాన్యాలను రేవంత్ కలువ నున్నారు.. తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను ఆయన వారికి వివరించానున్నారు.. ఈ పర్యటనలో రేవంత్ తో పాటు మంత్రులు , ఉన్నత స్థాయి అధికారులు పాల్గొంటారు.. తిరిగి రేవంత్ హైదరాబాద్ 11న తిరిగి వస్తారు.

# అధికారులు మరింత బాధ్యతగా పనిచేయాలి

- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
- వర్షాకాలంలో అప్రమత్తంగా వ్యవహరించాలి
- జిల్లా అధికారులు గ్రామాల్లో పర్యటించాలి
- గ్రామాల్లో పచ్చదనం స్వచ్ఛదనం డ్రైవ్
- వన మహోత్సవంలో పండ్ల మొక్కలకు ప్రాధాన్యత
- ప్రతి ఇంటికి పండ్ల మొక్కల పంపిణీ
- డిఆర్డిఓ, డిపిఓల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై19:** స్థానిక ప్రజా ప్రతినిధుల పదవి కాలం ముగిసినందున పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు మరింత శ్రద్ధతో, బాధ్యతతో పని చేయాలని పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేసారు. వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాధుల నివారణకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటించి క్షేత్ర స్థాయి సిబ్బందికి సలహాలు, సూచనలివ్వాలని తెలిపారు. సరిగా విధులు నిర్వర్తించని అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. శాఖ కార్యదర్శి డీఎస్ లోకేష్ కుమార్ తో కలిసి మంత్రి సీతక్క డీఆర్డీఓ, డీపీఓ లతో శుక్రవారం నాడు సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాకాలంలో చేపట్టాల్సిన చర్యలు, గ్రామీణ ఉపాధి హామీ పనులు, వన మహోత్సవం అమలుపై మార్గనిర్దేశం చేసారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతు..వర్షాకాలంలో అధికార యంత్రంగమంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగు నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి రోగాలకు కారణమయ్యే దోమల నివారణకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. గ్రామాల్లో జ్వరాలు వెలుగు చూసిన ...వెంటనే ఇంటింటి ఫివర్ సర్వేలు చేపట్టాలన్నారు. వైద్య సిబ్బందితో సమన్వయం చేసి మలేరియా, డెంగ్యూ టెస్టింగ్ కిట్లను గ్రామాల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలకు అత్యంత సామీప్యంగా ఉండే పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ లో పనిచేయడాన్ని అదృష్టంగా భావించాలని తెలిపారు. గ్రామాల్లో పచ్చదనం, స్వచ్ఛదనం పెంచి గ్రామాలను అందంగా, ఆరోగ్యంగా తీర్చిదిద్దాలన్నారు. అందు కోసం వారం రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. పంచాయతీ రాజ్ యంత్రాంగం ఏకకాలంలో కదిలితే గ్రామాలు సమూలంగా మారుతాయని ఆకాంక్షించారు. వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలకు చెక్ పెట్టేందుకు గ్రామాల్లో చేస్తున్న పారిశుధ్య పనుల పురోగతిని ఎప్పటికప్పుడు నివేదించాలని ఆదేశాలు జారిచేసారు. ప్రతి పదిరోజులకొకసారి మంచి నీటి ట్యాంకులను శుభ్రపరచాలని సూచించారు. తాగు నీటి లీకేజీలు లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామాల్లో గుంతలను పూడ్చి వర్షపు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమల నివారణ కోసం గ్రామాల్లో ప్రతి సాయంత్రం విధిగా ఫాగింగ్ చేయించాలన్నారు. ఈ నెలాఖరు లోపు గ్రామాల్లో మార్పు కనిపించేలా జిల్లా అధికారులు కార్యచరణ రూపోందించుకోవాలని సూచించారు. గ్రామాల్లో మార్పు కనిపించకపోతే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆ పరిస్థితులను అధికారులు కొని



తెచ్చుకోవద్దన్నారు. గ్రామాల్లో పచ్చదనం పెంచేందుకు వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఫలసహాయం అందించే మొక్కలకు అధిక ప్రాధన్యత నివ్వాలని మంత్రి సూచించారు. ప్రతి ఇంటికి పండ్ల మొక్కలను పంపిణీ చేస్తామన్నారు. గ్రామాలకు దూరంగా పండ్ల మొక్కలు నాటి కోతుల బెడద నివారించాలన్నారు. జిల్లా కలెక్టర్లు, అటవి అధికారులతో చర్చించి అడవుల్లోని ఖాలీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలను నాటి గిరిజనులకు హక్కులు కల్పించాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ అనుబంధ పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు మంత్రి సీతక్క. డీఆర్డీఓ, డీపీఓ లు లక్ష్యాలు నిర్దేశించుకుని పనిచేస్తేమంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. పది గ్రామాలను ఓ క్లస్టర్ గా ఏర్పాటు చేసి..అధికారులకు భాద్యతలు అప్పజెప్పలన్నారు. శాఖకు మంచి పేరు తెచ్చేలా, ప్రజలకు మేలు జరిగేలా అధికారులు నిబద్ధతో పనిచేయాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు. గ్రామాల్లో తాగు నీరు, పారిశుద్యం, తడి చెత్త పోడి చెత్త నిర్వహణ, ఉపాధి హామీ పనుల అమలు వంటి అంశాల్లో అధికారులకు పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి డీఎస్ లోకేష్ కుమార్ జిల్లా అధికారులకు పలు సూచనలు చేసారు. ఆయా రంగాలపై చెక్ లిస్టును రూపొందించి..జరుగుతున్న పనుల పురోగతిని ఎప్పటికప్పుడు నివేదించాలని సూచించారు.

## మాదారపు చరణ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూలై19:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ప్రకటించిన రైతు రుణమాఫీ సందర్భంగా మాదారపు చరణ్ ఆధ్వర్యంలో లింగగిరిలో ని రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ ల ఫోటో ల కి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాదారపు చరణ్ మాట్లాడుతూ..దేశానికి అన్నం పెట్టేది రైతే నని అలాంటి రైతుకు భరోసాగా నిలవడం మన బాధ్యతని రైతు పక్షాన నిలబడే టు వంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ప్రజల పక్షాన ఏక రీతిగా పోరాడి సాధించే నాయకులు ఉన్న పార్టీ కాంగ్రెస్ అని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.అదే విధంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు చిందం కుమార్ మాట్లాడుతూ... ఏకకాలంలో రైతు రుణమాఫీలు చేసిన రైతు బిడ్డ సీఎం రేవంత్ రెడ్డికి వ్యవసాయ రైతు పక్షాన కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని తెలిపారు. పార్టీ అధ్యక్షులు చిందం కుమార్, యువ నాయకుడు మాదారపు చరన్,మాజీ సర్పంచ్ మాదారపు భాస్కర్,చీకటి చిన్న రాజు,తాడెం ప్రభాకర్, మంద చిన్న సోములు కుక్కల అశోక్,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాదారపు చంద్రయ్య,చీకటి పెదరాజు, సీనియర్ నాయకులు బొమ్మనపల్లి గణేష్,వెంకన్న నరేష్ సప్పిడి,దాసరికట్టయ్య కుక్కల కుమార్ జక్కుల సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్న పోలీస్ అధికారులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై19:** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఆదేశాలమేరకు డోర్నకల్ ఎస్సై సంతోష్ డోర్నకల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ ప్రధాన రహదారి 365/ఎ (కురవి-ఖమ్మం) ను,కురవి ఎస్సై గోపి కురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి 930/పి (మహబూబాబాద్-ఇల్లందు)ను,గూడూరు ఎస్సై నగేష్ గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి 365/ఎ (గూడూరు-నర్సంపేట) ను సందర్శించి రోడ్డు దెబ్బతిని ఏర్పడిన గుంతలను పరిశీలించి వాటిని ఆర్ అండ్ బి,ఎన్ఇచ్ఎఐ అధికారులతో కలసి మరమ్మతులు చేపట్టడానికి చర్యలు తీసుకోవడం జరిగింది అని వారు తెలిపారు.

## కుటుంబ కలహాలతో యువకుడు మృతి

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై19:** కుటుంబ కలహాలతో యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు కథన ప్రకారం నర్సింహులపేట మండలం లోని లోక్యా తండా శివారు పాండ్యా తండకు చెందిన గూగులోత్ సుదర్శన్ (34) సంవత్సరాలు కుటుంబ కలహాలతో జీవితం మీద విరక్తి చెంది మద్యానికి బానిసై ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరి పెట్టుకొని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. మృతునికి ఇద్దరు కూతుర్ల కలరు తల్లి కోమటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దరప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.



# హరీస్ రావు తక్షణమే రాజీనామా చేయాలి

**- మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి**

**- రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ...రైతు కళ్ళలో ఆనందం**

**- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి**



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై19:** రుణ మాఫీ చేస్తానని ఎన్నికల హామీ లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఏక కాలంలో ఋుణ మాఫీ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్రి లింగారెడ్డి అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పదని స్పష్టం చేశారు. రైతుల కళ్ళలో ఆనందం చూడడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది.రైతును రాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. దేశ చరిత్రలో ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు.రైతు వ్యతిరేక పార్టీ బిఆర్ఎస్ గతంలో ఎకకాలంలో రుణమాఫీ చేసిందా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకుడు హరీష్‌రావుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని అన్నా మాటకు కట్టుబడి ఉండి కచ్చితంగా రాజీనామా చేసి తెలంగాణ గౌరవాన్ని వారి గౌర వాన్ని నిలబెట్టుకోవాలన్నారు.లేదు అంటే మళ్ళీ రైతుల గురించి గానీ కాంగ్రెస్ గురించి గానీ మాట్లాడవద్దని వితావు పలి కారు. చిత్తశుద్ధి ఉంటే హరీష్ తక్షణమే అమరవీరుల స్తూ పం వద్దకు వచ్చి రాజీనామా చేయాలని సవాలు చేశారు.వచ్చే ఎన్ని కలలో డోర్నకల్ నియోజకవర్గంలో 100 శాతం సర్పంచులు, ఎం పీటీసీ లు,జడ్పిటిసిల విజయం మాదే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం!

**- సంబరాల్లో రైతులు, గ్రామ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై19:** వంతడుపుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణ మాఫీ హామీని కేవలం ఏడు నెలల్లోనే ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కమటం వెంకన్న అన్నారు.శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాగానే 6 గ్యారంటీ లైన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,5 వందలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత కరెంటు,5 లక్షల నుండి 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీబీమా పెంపు,నియోజకవర్గానికి 3500





చొప్పున ఇందిరమ్మ ఇండ్లు త్వరలో అలాగే రైతన్నలకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో పూర్తి చేసిన ఘనత రాహుల్ గాంధీ,సీఎంలకే దక్కుతుందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం 2018 రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తానని ఇప్పుడు అప్పుడు అని చెప్పి రైతులను మోసం చేసింది16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల కాలంలో కేసీఆర్ 7 లక్షల కోట్ల అప్పు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని చిన్నా బిన్నం చేశారు.మాజీ మంత్రి హరీష్ రావు రుణమాఫీ అమలు చేస్తే రాజీనామా చేస్తానని పలికారని ఇప్పుడు హరీష్ రావు దమ్ముంటే అసెంబ్లీ ముందుకు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ మండల నాయకులు ఎలిషాల యాకయ్య, ఉపేందర్,బాలు,రవి నాయక్, జగతి,సాయి,రామాచారి పాల్గొన్నారు.

# తమ హక్కుల సాధనకై రోడ్డు ఎక్కిన ముదిరాజులు

**- ముదిరాజ్‌లను వెంటనే బిసి-డి నుండి బీసీ-ఏ లోకి మార్చాలి - ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి - ముదిరాజులకు ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలి - ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి మంత్రి పదవి ఇవ్వాలి - ఎమ్మార్వోకి వినతి పత్రాన్ని అందజేసిన ముదిరాజ్ నాయకులు**

**తొలి అక్షరం/మరిపెడ,జూలై19:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ముదిరాజ్ కుల బంధువులు అంతా కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.మరిపెడ వరంగల్ రూట్ లో ఉన్నటువంటి పెట్రోల్ బంక్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీతో స్లోగన్లతో కదిలి వచ్చి ఎమ్మార్వో కి వినతి పత్రాన్ని అందించారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు చిల్ల సహదేవ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి హామీలు ఏవైతే ఉన్నాయో వాటన్నింటినీ తూచా తప్పకుండా అమలు చేయాలి అని కోరారు.ముదిరాజులను బిసి-డి నుండి ఏలోకి మార్చాలి అని డిమాండ్ చేశారు ముదిరాజులకి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే జనాభా







తమాషా పద్ధతి ప్రకారం రాష్ట్రంలోనే 13 శాతం ఎక్కువ జనాభా కలిగిన ముదిరాజులు పదవుల విషయానికి వచ్చేసరికి ఎక్కడో చివరి వరుసలో ఉంటున్నారు.ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యేకి మంత్రి పదవి ఇవ్వాలి అని కోరారు. నామినేటెడ్ పోస్టులలో కూడా ముదిరాజ్ జనాభా ఎక్కువ సంఖ్య ఉంది కాబట్టి చాలా వరకు కార్పొరేషన్ చైర్మన్ లని ముదిరాజ్ లకి ఇవ్వాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం ఎలాగైతే ముదిరాజులను అక్కున చేర్చు కొని వాహనాలు స్కూటీల లాంటివి ఇచ్చిందో అదే విధంగా కాంగ్రెస్ గవర్నమెంట్ కూడా ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ డిమాండ్ చేశారు.ఇంతవరకు చేప పిల్లల పంపిణీ కూడా అమలు చేయలేదు ప్రభుత్వం వెంటనే చేప పిల్లలకు సంబంధించిన అంశాన్ని ముందుకు తీసుకొచ్చి చేప పిల్లల్ని గ్రామ గ్రామాన పంచే విధంగా లేదా సొసైటీ లకి నేరుగా పైసలు వచ్చేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్,జిల్లా కార్యదర్శి పిట్టల ధనుంజయ్,మరిపెడ మండలం అధ్యక్షుడు బయ్య ఉపేందర్,సిపిఎం పార్టీ మండల నాయకులు దుండి వీరన్న ముదిరాజ్, యువసేన జిల్లా కార్యదర్శి సురబోయిన ప్రవీణ్ కుమార్,మండల నాయకులు,వివిధ గ్రామాల సొసైటీ కుల సర్పంచులు,మెంబర్లు,సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా గుడుంబా స్థావరాలపై పోలీస్ దాడులు

**- గుడుంబా స్థావరాలపై పోలీసుల ఉక్కుపాదం**

**- గుడుంబా స్థావరాలపై దడ పుట్టిస్తున్న పోలీసు అన్నలు**







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై19:** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ ఆదేశాల మేరకు గుడుంబా తయారీని సమూలంగా నిర్మూలించాలని ఉదేశ్యంతో శు క్రవారం తెల్లవారు జామున నుండి దాడులు నిర్వహించి గ్రామస్థులకు గుడుంబా వాళ్ళ జరిగే నష్టాల గురించి వాటితో పాటు కొత్త చట్టాలు,సైబర్ నేరలు,ఆన్లైన్,ఆర్థిక మోసాలు, బాల్య వివాహాలు,లైంగిక దాడులపై కఠిన శిక్షల పైన అవగాహన కల్పిస్తున్న మహబూబాబాద్ జిల్లా పోలీసులు అధికారులు సిబ్బంది.ఈ దాడులలో





జిల్లా పరిధిలో మొత్తం 273 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని,నల్ల బెల్లం 187 కేజీలు,5640 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేసి 32 కేసులు నమోదు చేయడం జరిగిందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ప్రకటనలో తెలిపారు.జిల్లా వ్యాప్తంగా జరిపిన ఈ దాడులలో డిఎస్పీలు,సీఐలు, ఎస్సై లు సిబ్బంది కలిపి 130మంది పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా లో ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేసినట్లయితే వారిని బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దాడులు నిర్వహించిన అనంతరం గ్రామస్థులకు గుడుంబా వాళ్ళ జరిగే నష్టాలని వివరించి అవగాహన కల్పించారు.నూతన చట్టాలు గురించి,సైబర్ నేరాలు, ఆన్లైన్,ఆర్థిక మోసాలు,బాల్య వివాహాలు,లైంగిక దాడుల గురించి, కొత్త చట్టాలు అమలు చేసే కఠినమైన శిక్షల గురించి అవగాహన కల్పించారు.అంతే కాకుండా మీ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఎవరైనా గుడుంబా తయారీ చేస్తునట్టు తెలిసిన అమ్మిన వెంటనే దగ్గరలోని పోలీసు స్టేషన్ లో సమా చారం అందించాలని కోరారు. వారి వివరాలు గొప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.



# మాలోత్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెడ్డికి పాలాభిషేకం

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై19:**మండలంలోని టేకులకుంటతండ గ్రామపంచాయతీ పరిధిలో రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన సందర్భంగా టేకులకుంట తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీకే తండా గ్రామంలోఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఉపాధ్యక్షుడు తేజావత్ వంశీ నాయక్,ప్రధానకార్యదర్శి జాటోత్ అనిల్ నాయక్,తేజావత్ బిఖ్య నాయక్,మాలోత్ గోపాల్ నాయక్,మాలో జాముల హాజరై ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జాటోత్ అనిల్ నాయక్ మాట్లాడుతూ...దేశ చరిత్రలోనే 31 వేల కోట్లరూపాయల రైతు రుణమాఫీ చేయడం ఇది మొదటిసారి అని ఈ చరిత్రను సృష్టించడం రేవంత్ రెడ్డి సర్కార్ కి




దక్కిందన్నారు.రైతు కుటుంబం నుంచి వచ్చి ముఖ్య మంత్రి అయిన రేవంత్ రెడ్డి రైతుల కష్టసుఖాలు తెలుసునని రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని నమ్మిన వ్యక్తిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందన్నారు.ఏకతాటిగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించేది పోయి ప్రతిపక్షాలు తెలివి తక్కువ ఆలోచన విధానాలతో చిల్లరగా వెకిలి మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న మాజీ మంత్రి హరీష్ రావు ఎక్కడ దాక్కున్నారో బయటకు వచ్చి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బానోత్ మోహన్ నాయక్,మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు మాలోతు జోగ్య శ్రీనివాస్,మాజీ సర్పంచ్ భూక్య లాలు,నాయకుడు బానోతు హనుమ నాయక్,మహిళా అధ్యక్షురాలు ముఖ్య విమల,యువజన కాంగ్రెస్ మాలోతు బాలాజీ, ( పాప)తేజావత్ విజయ్,సీనియర్ కాంగ్రెస్ భూక్య బికోజి నాయకులు,కార్యవర్గ సభ్యులు,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హెచ్పి గ్యాస్ వాడకం ప్రాథమిక భద్రతా తనఖీకి ప్రజలు సహకరించాలి

**- సురక్షిత వంట గ్యాస్ ప్రమాదాలు లేకుండా సుఖమయమైన జీవనం గడిపేందు**
**- ప్రియమైన గ్యాస్ వాడకం దారులకు ఎఫ్ఎల్డిఐ విన్నపం**
**- ఎఫ్ఎల్డిఐ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై19:**భారతదేశంలో నమోదైన హెచ్పి గ్యాస్ వాడకం దారులు మరింత సురక్షితంగా వంట గ్యాస్ ప్రమాదాలు లేకుండా సుఖమయమైన జీవనం గడిపేందుకు కేంద్ర పెట్రోలియం మంత్రిత్వశాఖ నిబంధనల మేరకు హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ చైర్మన్ ఆదేశాలకు మేరకు "ప్రాథమిక భద్రతా తనఖీ" బేసిక్ సేఫ్టీ చెక్స్ క్యాంపెయిన్ దేశ వ్యాప్తంగా నిర్వహింపబడుతుందనీ ఎఫ్ఎల్డిఐ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ కార్యక్రమం పూర్తిగా చమురు కంపెనీల పర్యవేక్షణలో జరుగుతుందనీ తెలిపారు.ఇందులో భాగంగా ఆయా ప్రాంతాలలోని గ్యాస్ డీలర్లు తమ డెలివరీ సిబ్బంది ద్వారా ఇంటింటికీ వచ్చి ప్రాథమిక భద్రతా చర్యలు చేపడుతారనీ పేర్కొన్నారు.ముఖ్యంగా గ్యాస్ వాడే పరిస్థితి సురక్ష రబ్బరు హెూస్ తయారి తేది కాలపరిమితి ముగిసే తేది,లీకేజి సమయంలో టోల్ ఫ్రీ నంబర్ 1906 పై అవగాహన,వంటగది అనుకూలత తదితర విషయాలతో పాటు ఐఓసియల్ అందచేసి ఎనమిది అంశాల ప్రశ్నావళి ద్వారా గ్యాస్ వాడే పరిస్థితులు తెలుసుకోవడం






జరుగుతుందనీ అన్నారు. డెలివరీ బాయ్ స్మార్ట్ ఫోన్ ద్వారా ఆప్ లో నమోదు చేయడం లాంటి కార్యక్రమాలు ఉచితంగా నిర్వహిస్తారనీ అన్నారు.తమకు కావలసిందల్లా ప్రజల సహకారం అందులో ప్రధానంగా సుదీర్ఘ కాలంగా మార్చబడకుండా ఉన్న గ్యాస్ పైపుల మార్పిడి ఇందులో భాగంగా తమ సిబ్బంది వినియోగదారులు వంటగ్యాస్ సురక్షితంగా వాడేందుకు ఉపకరించే సేఫ్టీ స్టిక్కర్ అందిస్తారనీ తెలిపారు.దానిని వంటగదిలో అంటించాలనీ వినియోగదారులకు సూచించారు.ప్రమాదరహిత జీవనాన్ని గడిపేందుకు ప్రాథమిక భద్రతా నిర్ధారణ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని మరొకసారి విన్నవిస్తున్నామనీ అన్నారు.

# People should cooperate with basic safety checks for use of HP gas

- FLDI appeals to dear gas users
- FLDI National President Pingali Venkateswara Rao

**Tholi akshram/State representative (P.Saidulu), july19:**



The Basic Safety Mortgage BASIC SAFETY CHECKS CAMPAIGN will be conducted across the country as per the directions of the Chairman%µ%s of IOCL, HPCL, BPCL and as per the provisions of the Union Ministry of Petroleum to ensure that registered Oil Company LP Gas users in India lead a safer, comfortable life without the dangers of cooking gas.The programme will be conducted entirely under the supervision of oil companies.As part of this, the Liquified petroleum gas dealers in the respective areas will come from door to door with their delivery staff and take basic safety measures.In particular, the situation of gas use The date of manufacture of Suraksha rubber hose, the expiry date, awareness of toll-free number 1906 at the time of leakage, the suitability of the kitchen, etc., as well as the conditions of use of gas through an eight-point questionnaire provided by IOCL, HPCL, BPCL knowing the conditions of use of gas through an eight-point questionnaire provided by the delivery boy, etc., will be conducted free of cost.All we need is your cooperation, mainly to replace the gas pipes that have not been replaced for a long time, as part of which our staff will provide you with a safety sticker that will help you use the cooking gas safely, which should be pasted in the kitchen.We once again appeal to you to be a part of the basic safety assurance movement to lead a risk-free life.



## రామన్న గూడెంలో రైతు రుణమాఫీ సంబరాలు

**- మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి**
**- గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం**



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై19:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేస్తూ అర్హుల జాబితా విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని రామన్నగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి మహబూబ్ ఖాన్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుండా గాని వెంకన్న గౌడ్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి,అబ్బూరి అశోక్ రెడ్డి, చంద్రారెడ్డి,సర్వేష్,దుండి సారయ్య,చలమల అంజయ్య,మంద చిన్న వెంక రెడ్డి,మహమూద్ జానీ, గడ్డం చెన్నయ్య, ఉప్పలయ్య, శ్రీను,రైతులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతినీ చిత్రపటానికి నివాళు లర్పించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై19:**తొర్రూర్ మండలం కర్కాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సెగ్గం రామ్మూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పుస్పాంజాలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రఘాడ సానుభూతిని తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని ఈ సందర్భంగా వారికి భరోసా కల్పించారు.ఆమెవెంట బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్,మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, నియోజకవర్గ సీనియర్ నాయకులు పెద్దగాని సోమయ్య,మాజీ మండల అధ్యక్షులు చెవిటి సధకర్, మెరుగు మల్లేష్, గ్రామపార్టీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, గ్రామ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కస్తూరి బాలికల పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు

**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, జూలై 19:** ఐనవోలు మండల కేంద్రంలోని కస్తూరి బాలికల పాఠశాలను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేపట్టి పాఠశా లకు ఇంకా ఏమైనా మెరుగైన మౌలిక సదుపాయాలు కావాల ంటే నా నిధుల నుంచి కేటాయిస్తానని, అలాగే ప్రతి ఒక్కరు బాగా చదువుకొని తమ తల్లిదండ్రులకు పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని విద్యార్థి విద్యార్థినులకు తెలియజేసి అనంతరం వన మహెూత్సవం లో భాగంగా పాఠశాల ప్రాంగ ణం నందు చెట్లను నాటిన వర్ధన్నపేట కేఆర్ నాగరాజు వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి మండల అధ్యక్షుడు సమ్మెట్ట మహేందర్ గౌడ్ ఎస్ సి సెల్ మండల అధ్యక్షుడు యాకర సాంబయ్య, మహిళా అధ్యక్షురాలు ఎలీషా, గ్రామ పార్టీ అధ్యక్షుడు బరిగేల భాస్కర్, టిపిసిసి మాజీ జనరల్ సెక్రెటరీ మారినేని వెంకటేశ్వరరావు, యువ నాయకు లు జన్నపురెడ్డి రుద్వేగ్ రెడ్డి, రాకేష్ రెడ్డి మాజీ ఎంపీటీసీ మధు, మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థుల మధ్య జన్మదిన వేడుకలు జరగడం లయన్ లక్ష్మీనరసింహారావు అదృష్టం

**- లయన్ డాక్టర్ కె.రాజేందర్ రెడ్డి**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), జూలై19:**లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో పూర్వ జిల్లా గవర్నర్ లయన్ తమ్మెర లక్ష్మీనరసింహారావు జన్మది నోత్సవాన్ని పురస్కరించుకొని అమ్మాపురం ఉన్నత పాఠశాలలో లయన్ నవీన్ కుమార్ అధ్యక్షతన పాఠ శాలలోని ఉన్నత తరగతుల విద్యార్థులకు సుమారు 13 వేల రూపాయల విలువగల జామెట్రిక్ బాక్సులను, నోటుబుక్కులను,మిఠాయిలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు నవీన్ కుమార్ మాట్లాడుతూ...ఎక్కడైతే అవసరం ఉంటుందో, ఎక్కడైతే పేద విద్యార్థులు ఉంటరో,అక్కడ సహాయం చేయుటకు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ ముందు ఉంటుందని అన్నారు.సమాజ సేవ చేయడమే తమ లయన్స్ క్లబ్ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పూర్వ జిల్లా గవర్నర్,జిల్లా క్యాబినెట్ అడ్వైజర్ డాక్టర్ కే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు,ప్రతిభగల విద్యార్థులని, వీరికి సహాయం చేయడం గాని,వీరి మధ్య జన్మదినాన్ని జరుపుకు ంటున్న లక్ష్మీనరసింహారావు అదృష్టవంతులని కొనియా డారు. జన్మదినోత్సవం జరుపుకుంటున్న పూర్వ జిల్లా గవర్నర్ లయన్ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ.. సేవ చేసే భాగ్యం, విద్యార్థుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న అందుకు తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తమను కన్న తల్లిదండ్రులకు,గ్రామానికి,దేశానికి మంచి పేరు తేవాలని కోరారు.ఎప్పుడు ఏ అవసరం వచ్చినా మీకు సహాయం చేయడానికి లైన్స్ క్లబ్ తొర్రూర్ ఉంటుందని చెప్పారు.పాఠశాల ఆవరణలో ఒక మొక్కను నాటి దానిని రక్షించే బాధ్యత పాఠశాల విద్యార్థులకు





అప్పగించారు. ఈ కార్యక్రమంలో జిఏటీ ఎల్సిఐఎఫ్ సభ్యుడు టీ. వెంకట్ రెడ్డి,డిస్టిక్ క్యాబినెట్ అడిషనల్ సెక్రెటరీ,రేగురి వెంకన్న డిస్టిక్ క్యాబినెట్జోన్ సోషల్ సభ్యుడు దామెర సరేష్,ఎఫ్ డబ్యూసి జిల్లా కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వేలూరు శారద,జోన్ చైర్మన్ రే గూరి శ్రీదేవి,సీనియర్ సభ్యులు లయన్ తమ్మెర విశ్వేశ్వరరావు, తమ్మెర వీరభద్ర రావు,సభ్యులు దారం కుమారస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు నాగమల్లయ్య, సారయ్య, వీరన్న పాల్గొన్నారు.



# ఆదుకున్న అథంజే, హెూడ్జ్.. వెస్టిండీస్ 274/4

నాటింగ్‌హామ్: ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండోటెస్ట్‌లో వెస్టిండీస్ జట్టు పోరాడుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను 416పరుగులకు ఆలౌట్ చేసిన వెస్టిండీస్. రెండోరోజు టీ విరామ సమయానికి 65ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 275పరుగులు చేసింది. అథంజే(82) భారీ అర్ధసెంచరీకి తోడు హెూడ్జ్(93నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించారు. వీరిద్దరూ 4వ వికెట్‌కు 175పరుగులు జతచేశారు. ఓపెనర్ బ్రాత్‌వైట్(48) తృటిలో అర్ధసెంచరీని మిస్ చేసుకున్నాడు. లూయిస్(21), మెకెంజి(11) స్వల్ప స్కోర్లకే పెవీలియన్‌కు చేరారు. దీంతో వెస్టిండీస్ జట్టు 65ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 275పరుగులు చేసింది.



# టీ20 కెప్టెన్సీపై తొలి పోస్ట్..



శ్రీలంక పర్యటనకు భారత టీ20 సారథిగా ఎంపికైన సూర్యకు మార్ యాదవ్ తొలిసారి స్పందిం చాడు. సోషల్ మీడియా సైట్ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా మిస్టర్ 360 ఆటగాడు అభిమానులకు కృతజ్ఞతలు చెప్పాడు. అంతేకాదు దేవుడు చాలా గొప్పవాడంటూ సూర్య తన పోస్ట్‌ను ముగించాడు. తనపై ఫ్యాన్స్ అభిమానం, ప్రేమ ఎల్లప్పుడూ ఉంటుందని ఆశిస్తున్నట్టు సూర్య తెలిపాడు.'నాపై ప్రేమ చూపిస్తూ, నాకు మద్ధతుగా నిలుస్తూ.. నాకు అభినందనలు తెలిపిన మీకు ధన్యవాదాలు. గత కొన్ని వారాలు నా కలకు ఏమాత్రం తక్కువ కాదు. దేశానికి ఆడడం ఎంత గొప్ప అనుభూతిని ఇస్తుందో మాటల్లో వర్ణించలేను. టీ20 సారథిగా కొత్త పాత్ర నాపై మరింత బాధ్యతను, నాలో ఉత్సుకతను పెంచింది. మీ ప్రేమ, మద్ధతు నాకు ఎల్లప్పుడూ ఉంటుందని ఆశిస్తున్నా. ఈ గౌరవం, ఘనత అంతా దేవుడికే చెందుతుంది. దేవుడు గొప్పవాడు' అంటూ సూర్య తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు.వన్డే వరల్డ్ కప్ తర్వాత స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్‌కు.. అనంతరం దక్షిణాఫ్రికా పర్యటనలోనూ పొట్టి ఫార్మాట్‌కు సూర్య సారథిగా వ్యవహరించాడు. మరోవైపు పాండ్యా సైతం టీ20 కెప్టెన్‌గా లంక సిరీస్, బంగ్లాదేశ్ సిరీస్‌లో హిట్ కొట్టాడు. కానీ, సెలెక్టర్లు మాత్రం టీ20 లో రాటుదేలిన సూర్యకే లంక సిరీస్ బాధ్యతలు అప్పగించేందుకు ఆసక్తి చూపారు.




# టెస్టుల్లో ఫాస్టెస్ట్ ఓవర్.. చరిత్ర సృష్టించిన ఇంగ్లండ్ పేసర్


టెస్టు క్రికెట్‌లో ఇంగ్లండ్ పేసర్ మార్క్ వుడ్ చరిత్ర సృష్టించాడు. వెటరన్ బౌలర్ జేమ్స్ అండర్సన్ స్థానంలో జట్టులోకి వచ్చిన ఈ స్పీడ్‌స్టర్ సొంతగడ్డపై ఫాస్టెస్ట్ ఓవర్‌తో రికార్డులు బద్ధలు కొట్టాడు.వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో వుడ్ సగటున గంటకు 94.7 మైళ్ల వేగంతో అంటే.. 152.4 కిలోమీటర్ల వేగంతో ఆరు బంతులు వేశాడు.దాంతో సుదీర్ఘ ఫార్మాట్‌లో వేగవంతమైన ఓవర్ వేసిన ఇంగ్లీష్ బౌలర్‌గా వుడ్ రికార్డుల్లోకెక్కాడు. ఆ కాసేపటికే నిమిషాల వ్యవధిలోనే వుడ్ తన రికార్డును తానే బ్రేక్ చేశాడు. 152.8 కిలోమీటర్ల (గంటలకు 95 మైళ్లు) వేగంతో ఓవర్ పూర్తి చేసి తన వేగానికి సాటి లేదని నిరూపించాడు.

# గిల్‌లా అందరికీ మంచి రాశి ఉండదేమో!: సెలక్టర్లపై మాజీ క్రికెటర్ చురకలు

శ్రీలంక పర్యటనకు భారత జట్టును బీసీసీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. ఊహించనట్లుగానే నయా కోచ్ గౌతమ్ గంభీర్ మార్క్ జట్టుపై స్పష్టంగా కనిపించింది. అజిత్ అగార్కర్ నేతృత్వంలో సెలక్షన్ కమిటీ సీనియర్ల ఆటగాళ్లను కొనసాగిస్తూ యువకులకు అవకాశం ఇచ్చింది.జులై 27 నుంచి ప్రారంభంకానున్న మూడు టీ20ల సిరీస్‌కు సూర్యకుమార్ యాదవ్‌ను కెప్టెన్‌గా నియమించింది.టీ20 జట్టులో కొనసాగుతున్నప్పటికీ హార్దిక్ పాండ్యకు సారథి బాధ్యతలు అందివ్వలేదు. వన్డే జట్టులో హార్దిక్ ఎంపికకాలేదు. ఇక శుభ్‌మన్ గిల్‌ను బీసీసీఐ వైస్ కెప్టెన్‌గా ప్రమోట్ చేసింది. వన్డే, టీ20 జట్లకు వైస్‌కెప్టెన్‌గా నియమించింది. మరోవైపు జింబాబ్వే పర్యటనలో సత్తాచాటిన అభిషేక్ శర్మ, రుతురాజ్ గైక్వాడ్‌కు నిరాశే మిగిలింది. జట్టులో చోటు దక్కించుకోలేకపోయారు.అయితే రుతురాజ్ గైక్వాడ్ భారత జట్టులో చోటు కోల్పోవడంపై టీమిండియా మాజీ క్రికెటర్ క్రిష్ణమాచారి శ్రీకాంత్ సెలక్టర్లపై విమర్శలు గుప్పించాడు. శుభ్‌మన్ గిల్‌లా అందరికీ మంచి రాశి ఉండదని, సెలక్టర్లు రుతురాజ్‌ను కూడా పరిగణించాల్సిందని అన్నాడు. "రుతురాజ్ టీ20లకు ప్రధాన ఎంపిక. అతన్ని ఎంపిక చేయాల్సింది. ఇక రుతురాజ్ మరన్ని పరుగులు చేయాలి. సెలక్టర్లు అతన్ని కూడా చూడాలి. ఎందుకంటే శుభ్‌మన్ గిల్‌లా అందరికి మంచి రాశి ఉండదు కదా" అని శ్రీకాంత్ పేర్కొన్నాడు.రుతురాజ్ సందర్భాన్ని బట్టి గేర్‌లు మార్చుతూ ఇన్నింగ్స్‌కు నిర్మించే సామర్థ్యం ఉంది. అంతేగాక ధనాధన్ ఇన్నింగ్స్ ఆడగలడు. కోహ్లికి వారసుడిలా అతను జింబాబ్వే పర్యటనలో సత్తాచాటాడు. అజేయంగా 77 పరుగులు, మరో ఇన్నింగ్స్‌లో 49 పరుగులతో రాణించాడు. అంతేగాక గత ఏడు టీ20 ఇన్నింగ్స్‌ల్లో రుతురాజ్ 71 సగటుతో, 158 స్ట్రైక్‌రేటుతో పరుగులు చేశాడు. కానీ శ్రీలంక పర్యటనలో టీ20 సిరీస్‌లో రుతురాజ్ చోటు దక్కించుకోలేకపోయాడు. బ్యాకప్ ఓపెనర్‌గా కూడా సెలక్ట్ కాలేదు.


# సిగిరేట్ తాగిన జపాన్ అమ్మాయి..ఒలింపిక్స్ నుంచి ఔట్!

పారిస్ ఒలింపిక్స్-2024కు రంగం సిద్ధమైంది. మరో ఎనిమిది రోజుల్లో విశ్వక్రీడలు ప్రారంభం కానున్నాయి. జులై 26 నుంచి మొదలయ్యే ఈ మహా సమరం ఆగస్టు 11 వరకు కొనసాగనుంది.నాలుగేళ్లకోసారి వచ్చే ఈ మెగా టోర్నీలో విజేతగా నిలవాలని ప్రపంచవ్యాప్తంగా అథ్లెట్లు బరిలోకి దిగుతున్నారు. అయితే స్వర్ణం లక్ష్యంగా బరిలోకి దిగిన జపాన్ జిమ్నాస్టిక్ టీమ్‌కు ఒలింపిక్స్ ప్రారంభంకాకముందే భారీ షాక్ తగిలింది.జపాన్ జిమ్నాస్టిక్స్ ఉమెన్స్ టీమ్ కెప్టెన్ షోకో మియాటాపై వేటు పడింది. ట్రైనింగ్ క్యాంప్‌లో ధూమపానం చేసినందుకు బరిలోకి దిగకముందే ఒలింపిక్స్ నుంచి నిష్క్రమించిది. అసలేం జరిగిందంటే.. హ్యాట్రిక్ ఎన్‌హెచ్‌కే ట్రోఫీలు సాధించిన మియాటా పారిస్ ఒలింపిక్స్ అర్హత సాధించింది. తొలిసారి జపాన్ జిమ్నాస్టిక్ జట్టుకు నాయకత్వ బాధ్యతలు అందుకుంది.1964 టోక్యో ఒలింపిక్స్ తర్వాత మహిళల జిమ్నాస్టిక్స్‌లో జపాన్‌కు తొలి పతకం అందివ్వాలని మియాటా బృందం కసితో సన్నద్ధమైంది. అయితే 19 ఏళ్ల మియాటా క్రమశిక్షణ చర్యలు ఉల్లంఘించింది. ధూమపానంతో పాటు మద్యం సేవించింది. ఈ విషయంపై జపాన్ ఒలింపిక్ కమిటీ సీరియస్ అయ్యింది. మియాటాను జట్టు నుంచి తప్పిస్తున్నట్లు జపాన్ జిమ్నాస్టిక్స్ అసోషియేషన్ వెల్లడించింది. తమ మహిళల జట్టు నలుగురుతోనే ఒలింపిక్స్‌లో బరిలోకి దిగుతున్నట్లు ప్రకటించింది. మియాటాను స్వదేశానికి తిరిగి పంపించింది.అంతేగాక మియాటా తరఫున జపాన్ ప్రజలకు క్షమాపణలు తెలిపింది. ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చూస్తామని పేర్కొంది. ఈ ఘటన జట్టుపై ప్రభావం చూపదని, తప్పక పతకం సాధిస్తామని జపాన్ జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ వెల్లడించింది.



# భారత జట్టులోకి ఆరుగురు కేకేఆర్ ప్లేయర్లు.. గంభీర్ బడా స్కెచ్ మాములుగా లేదుగా..

శ్రీలంక పర్యటనకు వెళ్లే భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. జులై 27 నుంచి ప్రారంభం కానున్న ఈ టూర్‌లో టీమిండియా 3 మ్యాచ్‌ల టీ20, వన్డే సిరీస్‌లు ఆడనుంది.వన్డే జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరిస్తుండగా, సూర్యకుమార్ యాదవ్‌కు టీ20 జట్టు బాధ్యతలు అప్పగించారు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఈ పర్యటనలో చాలా మంది యువ ఆటగాళ్లను అనుమతించారు. కానీ, ఈ పర్యటన కోసం భారత జట్టులో ఆరుగురు కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఆటగాళ్లు ఎంపిక కావడం విశేషం. అంటే గంభీర్ కోచ్ అవ్వగానే కేకేఆర్ ఆటగాళ్ల ఫేట్ మారిపోయింది.**ఇష్టమైన ఆటగాళ్ల ఎంపిక?**శ్రీలంక పర్యటనకు బీసీసీఐ రెండు జట్లను ప్రకటించింది. ఒక జట్టు టీ20 సిరీస్ ఆడనుండగా, మరో జట్టు వన్డేల్లో పాల్గొంటుంది. ఈ సిరీస్‌తో భారత జట్టుకు అధికారిక కోచ్‌గా ఉన్న గంభీర్.. ఈ రెండు సిరీస్‌లకు జట్టులో ఆరుగురు కేకేఆర్ ఆటగాళ్లను ఎంపిక చేశాడు. వీరంతా గంభీర్ నాయకత్వంలో లేదా మార్గదర్శకత్వంలో ఒకప్పుడు లేదా మరొక సమయంలో IPLలో KKR కోసం ఆడారు.**ఫామ్‌లో లేని అయ్యర్ ఎంపిక..** ఇందులో మొదటి పేరు ప్రస్తుత కేకేఆర్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్. అయ్యర్ దాదాపు 8 నెలల పాటు భారత జట్టుకు దూరమయ్యాడు. క్రమశిక్షణ ఉల్లంఘించినందుకు బీసీసీఐ అతనిపై చర్యలు తీసుకుని సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి కూడా తొలగించింది. అయితే గంభీర్ కోచ్‌గా మారిన వెంటనే శ్రేయాస్ అయ్యర్ తిరిగి జట్టులోకి వచ్చాడు. వాస్తవానికి, అయ్యర్‌ను భారత జట్టు నుంచి తప్పించడంతో, బోర్డు అతన్ని రంజీ ఆడమని సూచించింది. ఆ సమయంలో గంభీర్ కూడా బీసీసీఐ సూచనకు అనుకూలంగా జెండా ఊపాడు. కానీ, కోచ్ అయ్యాక గంభీర్.. అయ్యర్ ను జట్టులోకి అనుమతించాడు. అయితే అయ్యర్‌తో పాటు భారత జట్టుకు దూరమైన ఇషాన్ కిషన్‌ను అనుమతించే పనిని గంభీర్ చేయలేదు.**నాయకుడిగా సూర్య..**ఈ జాబితాలో రెండవ అతిపెద్ద పేరు సూర్యకుమార్ యాదవ్. సూర్య గతంలో కూడా KKR కోసం ఆడాడు. అంతే కాదు, గంభీర్ KKR కోసం ఆడుతున్నప్పుడు తన కెప్టెన్సీలో సూర్యను వైస్ కెప్టెన్‌గా చేశాడు. ఇప్పుడు టీమ్ ఇండియా కోచ్ అయ్యాక టీ20 టీమ్ కెప్టెన్సీకి అతిపెద్ద పోటీదారుగా ఉన్న హార్దిక్ పాండ్యాను పక్కన పెట్టి సూర్యను జట్టుకు కెప్టెన్‌గా చేశాడు.**మిగతా వారి జాబితా..**సూర్యకుమార్ యాదవ్, శ్రేయాస్ అయ్యర్‌లతో పాటు రింకూ సింగ్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, శుభ్‌మన్ గిల్ కూడా KKR తరపున ఆడారు. శుభ్‌మన్ గిల్ వన్డేలు, టీ20ల్లో వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. జట్టు వైస్ కెప్టెన్‌గా చేసినప్పటికీ గిల్‌కు నాయకత్వ అనుభవం లేదు. అయితే గిల్ కంటే ఎక్కువ నాయకత్వ అనుభవం ఉన్న కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యాలను ఈ స్థానానికి పరిగణనలోకి తీసుకోకపోవడం ఆశ్చర్యకరం. గత ఎడిషన్‌లో కేకేఆర్ తరపున బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన హర్షిత్ రాణా వన్డే జట్టుకు ఎంపికయ్యాడు. కానీ, జింబాబ్వే పర్యటనలో అద్భుత ప్రదర్శన చేసిన ముఖేష్ కుమార్, అవేశ్ ఖాన్‌లు జట్టుకు దూరమయ్యారు. దీంతో పాటు అభిషేక్ శర్మ, రుతురాజ్ గైక్వాడ్‌లను కూడా టీ20 జట్టుకు ఎంపిక చేయలేదు.





# డిసెంబర్‌లో కన్నప్ప

విష్ణు మంచు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఎపిక్ యాక్షన్ మైథలాజికల్ డ్రామా కన్నప్ప. ఇది అతడి డ్రీమ్ ప్రాజెక్టు.షూటింగ్ పూర్తి చేసుకున్న కన్నప్ప సినిమాకు విడుదల తేదీ ప్రకటించారు. డిసెంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా సినిమాను రిలీజ్ చేయబోతున్నట్టు మంచు విష్ణు స్వయంగా ప్రకటించాడు.భారీ స్థాయిలో కన్నప్ప చిత్రం వస్తోంది. సినిమాలో గ్రాఫిక్స్ పార్ట్ ఎక్కువ. అందుకే మేకర్స్ పోస్ట్ ప్రొడక్షన్ పనుల కోసం చాలా టైమ్ తీసుకుంటున్నారు. ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభూతిని అందించడానికి, అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నారు.కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ సినిమా టీజర్ ను విడుదల చేశారు. పోస్ట్ ప్రొడక్షన్ పూర్తయిన వెంటనే పాటల ప్రచారం మొదలుపెడతారు. కన్నప్ప ఒక అద్భుతమైన భారతీయ చలనచిత్రం. భారతదేశ సంస్కృతిని చాటిచెబుతూనే, భక్త కన్నప్ప పురాణ గాథను ఇది చెబుతుంది,కన్నప్ప చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. మంచు విష్ణుకు చెందిన అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఈ చిత్రంలో మోహన్ బాబు, ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్ కూడా నటిస్తున్నారు. కన్నప్ప చిత్రాన్ని తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో విడుదల చేయనున్నారు.

# హాస్పిటల్ బెడ్‌పై జాన్వికపూర్




బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌కు ఫుడ్ పాయిజన్ అయింది. వెంటనే ఆమెను ముంబయిలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో జాయిన్ చేశారు.సౌత్ ముంబైలోని హెచ్ఎన్ రిలయన్స్ హాస్పిటల్‌లో ప్రస్తుతం ఆమె చికిత్స పొందుతోంది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని బోనీ కపూర్ ప్రకటించారు.జాన్వీ కపూర్ ప్రస్తుతం చాలా బిజీగా ఉంది. తెలుగు, హిందీ సినిమాలతో పాటు ఫొటోషూట్స్ చేస్తూ బిజీగా కెరీర్ కొనసాగిస్తోంది. ఇలాంటి టైమ్ లో ఆమె ఇలా హాస్పిటల్ లో చేరడం బాధాకరం. ఆమెకు సంబంధించిన షెడ్యూల్స్ అన్నింటినీ వారం రోజుల పాటు వాయిదా వేశారు. వీటిలో దేవర షెడ్యూల్ కూడా ఉంది.ఎన్టీఆర్ సరసన దేవర చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది జాన్వి కపూర్. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 27 న విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. జాన్వి ప్రభావం సినిమా రిలీజ్ డేట్ పై పడదు. ఈ సినిమా తర్వాత ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా రాబోతున్న సినిమాలో జాన్వీ నటించబోతోంది. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఒదెల దర్శకత్వంలో నాని చేయబోయే కొత్త సినిమాలో కూడా జాన్వి కపూర్ నటించే అవకాశం ఉంది.




# విశ్వక్ నుంచి మరో మూవీ

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్ సేన్ తన రాబోయే మూవీలో మెకానిక్ రాకీగా మెప్పించబోతున్నాడు. నూతన దర్శకుడు రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను.ఎస్ఆర్టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తాళ్లూరి నిర్మిస్తున్నాడు.భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో విశ్వక్ సేన్ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తోంది. తాజాగా మేకర్స్ విడుదల తేదీ ప్రకిటంచారు. మెకానిక్ రాకీ చిత్రాన్ని అక్టోబర్ 31 న దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నారు.ఈ సినిమా రిలీజ్ కు లాంగ్ వీకెండ్ అడ్వాంటేజ్ అవుతుంది. అందుకే సినిమాను గురువారం రోజున విడుదల చేస్తున్నారు. ఇక రిలీజ్ డేట్ పోస్టర్‌లో విశ్వక్ సేన్ తుపాకీ పట్టుకున్నాడు. మరో చేతిలో రెంచ్ ఉంది.ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నాడు. మనోజ్ కటసాని డీవోపీగా వ్యవహరిస్తున్నాడు. ఈ ఏడాది ఇప్పటికే గామి, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలు రిలీజ్ చేశాడు విశ్వక్. అయితే సరైన విజయం అందుకోలేకపోయాడు. దీంతో మెకానిక్ రాకీ సినిమాపై ఒత్తిడి పెరిగింది.

# అదిరెను ఐశ్వర్య స్టిల్.. చీరలో శ్రద్ధా జిగేల్..





‘నువ్వు ఏం చూస్తున్నావన్నది ముఖ్యం కాదు. నువ్వు ఏం చూశావన్నదే ముఖ్యం’ అంటోంది ఐశ్వర్య రాజేశ్ ఎప్పుడూ ఫ్యాషన్ దుస్తుల్లో కనిపించే శ్రద్ధాకపూర్ తాజాగా చీరకట్టులో మెరిసింది.సూర్యాస్తమయం ఎంతో బాగుంటుందంటోంది హ్యూమా ఖురేషి ఈ ఫొటోను తీసిన వారికి ధన్యవాదాలంటూ లేటెస్ట్ స్టిల్‌ను నభా నటేశ్ పంచుకుంది. ఇలా సామాజిక మాధ్యమాల వేదికగా సినీతారలు పంచుకున్న ఆసక్తికర అప్‌డేట్స్ మీకోసం..ఐశ్వర్య రాజేశ్




# హీరోలు కాస్ట్ లీ అయిపోయారు

సినిమా మేకింగ్ పై తనదైన శైలిలో స్పందించాడు దర్శకుడు కృష్ణవంశీ. ప్రస్తుతం సినిమా మేకింగ్ అత్యంత వ్యయభరితంగా మారిందని, మరీ ముఖ్యంగా హీరోలంతా చాలా కాస్ట్ లీ అయిపోయారని అన్నారు.తన అభిమానులతో చిట్ చాట్ చేస్తూ ఆయనీ స్టేట్ మెంట్ ఇచ్చారు.మురారి సినిమాను రీ-రిలీజ్ చేస్తున్నారు. మహేష్ బాబు హీరోగా నటించిన ఈ సినిమాకు కృష్ణవంశీ దర్శకుడు. ఈ సినిమా రీ-రిలీజ్ సందర్భంగా సోషల్ మీడియాలో చిట్ చాట్ చేసిన కృష్ణవంశీ, మహేష్ పై ఆసక్తికర ప్రకటన చేశారు.మహేష్ తో తను భవిష్యత్తులో సినిమా చేయలేనని స్పష్టం చేశారు కృష్ణవంశీ. మహేష్ రేంజ్ చాలా పెద్దదని, రాజమౌళి సినిమాతో ఆయన అంతర్జాతీయ స్థాయికి చేరబోతున్నారని అంచనా వేశారు. అలాంటి హీరో తనతో సినిమా చేయడం కంటే.. హాలీవుడ్ లో జేమ్స్ బాండ్ సినిమాలో నటిస్తే బాగుంటుందని, తను అదే కోరుకుంటున్నానని ఓపెన్ గా చెప్పారు.ఇటు రామ్ చరణ్ తో మాత్రం తను కచ్చితంగా సినిమా చేస్తానని అన్నారు కృష్ణవంశీ. చరణ్ కు ఓ క్లాసిక్ లాంటి సినిమా బాకీ ఉన్నానని, ఆయన అవకాశం ఇస్తే కచ్చితంగా రుణం తీర్చుకుంటానని చెబుతున్నాడు.

# సోషల్ మీడియా పోటీ పడుతున్న శ్రీలీల - సంయుక్త. గెలుపెవరికి ??

లు వేరు... సోషల్ మీడియా వేరు... ఇదీ మన గ్లామర్ తారలు ఫాలో అవుతున్న రూల్ ఇది. సెట్లో డైరక్టర్ చెప్పినట్టే చేయాలి. నచ్చిన ఫ్యాషన్ స్టేట్‌మెంట్ ఇస్తానంటే అక్కడ కుదరదు.కానీ సోషల్ మీడియా సంగతి వేరు. ఇక్కడ ఒపీనియన్‌ని ఓపెన్‌గా చెప్పడానికి స్కోప్ ఉంటుంది. అందుకే ఫొటో షూట్లతో జిగేల్‌మనిపిస్తున్నారు మన హీరోయిన్లు. రోమ్‌లో ఉంటే రోమన్‌లా ఉండాలనే కాన్సెప్ట్ ని చాలా బాగా ఫాలో అవుతారు నటి సంయుక్త మీనన్.లు వేరు... సోషల్ మీడియా వేరు... ఇదీ మన గ్లామర్ తారలు ఫాలో అవుతున్న రూల్ ఇది. సెట్లో డైరక్టర్ చెప్పినట్టే చేయాలి. నచ్చిన ఫ్యాషన్ స్టేట్‌మెంట్ ఇస్తానంటే అక్కడ కుదరదు. కానీ సోషల్ మీడియా సంగతి వేరు. ఇక్కడ ఒపీనియన్‌ని ఓపెన్‌గా చెప్పడానికి స్కోప్ ఉంటుంది. అందుకే ఫొటో షూట్లతో జిగేల్‌మనిపిస్తున్నారు మన హీరోయిన్లు.రోమ్‌లో ఉంటే రోమన్‌లా ఉండాలనే కాన్సెప్ట్ ని చాలా బాగా ఫాలో అవుతారు నటి సంయుక్త మీనన్. తెలుగులో గోల్డెన్ గర్ల్ గా పేరు



తెచ్చుకున్న ఈ బ్యూటీ లేటెస్ట్ గా బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారు. డెబ్యూ మూవీతోనే తాను గ్లామర్ విషయంలో అడ్డు చెప్పననే హింట్స్ ఇచ్చేశారు. అంతే కాదు, అమ్మణి లేటెస్ట్ ఫొటో షూట్లు కూడా ఈ విషయాన్ని చెప్పకనే చెప్పేస్తున్నాయి.ఇటు శ్రీలీల ఫొటో షూట్ల గురించి కూడా జనాలు బాగానే మాట్లాడుకుంటూ ఉన్నారు. ఈ మధ్య సిల్వర్ స్క్రీన్ మీద శ్రీలీల హడావిడి కాస్త తక్కువైంది. ఆ గ్యాప్‌ని సోషల్ మీడియాలో పోస్టులతో ఫిల్ చేస్తున్నారు ఈ బ్యూటీ. ఏదో ఒక అకేషన్‌ని క్రియేట్ చేసుకుంటూ అయితే పిక్స్ లేకుంటే సన్నటి వీడియో గ్లింప్స్ షేర్ చేస్తూ హుషారు పెంచేస్తున్నారు.ప్రస్తుతం శ్రీలీలకు సెట్స్ మీద రెండు లున్నాయి. పవన్‌తో ఓ , ఆయన ఫ్యాన్ నితిన్‌తో మరో . ఇది కాక బాలీవుడ్‌లో ఓ . ఈ చిత్రాలు పూర్తయితే ఈ బ్యూటీ కంప్లీట్‌గా బాలీవుడ్ మీదే ఫోకస్ చేస్తారా? లేకుంటే సౌత్‌లోనూ స్ట్రాంగ్‌గా నిలదొక్కుకుంటారా అనేది తెలుస్తుంది.ఐ యామ్ బ్యాక్ అంటూ హింట్ ఇచ్చేశారు సమంత. ఈ విషయాన్ని చెబుతూ ఆమె షేర్ చేసుకున్న ఫొటోలు జనాలను అట్రాక్ట్ చేస్తున్నాయి. ఉదయ్‌పూర్‌లో ఉదయం 5.30కి ఆమె తీసుకున్న ఆ పిక్స్ అద్దిరిపోయాయంటున్నారు నెటిజన్లు. సమంత కమ్‌బ్యాక్ కోసం ఎదురుచూస్తున్నామని మనస్ఫూర్తిగా ఇన్వైట్ చేస్తున్నారు అభిమానులు. లతో దూరంగా ఉంటేనేం... ఈ రకంగా ఫొటో షూట్లతో ఫ్యాన్స్ కి దగ్గరగానే ఉంటున్నారు నటీమణులు.

